www.siridaily.com

RNI TG TEL/ 26/A0381

# సిరి

People's Voice వార్తపత్రిక

సోమవారం

04-05-2026

సంపుటి (Volume) : 2
సంచిక (Issue) 122

MEDAK, SANGAREDDY, SIDDIPET

పేజీలు : 9

# జిన్నారంలో ఆగని మట్టి దోపిడీ

## నిద్రపోతున్న యంత్రాంగం.. నిద్ర లేకుండా చేస్తున్న మట్టి మాఫియా

- చీకటి పడితే చాలు జెసిబిల మోత టిప్పర్ల హడావుడి
- నేల తల్లికి కన్నం మట్టి మాఫియా కు కాసుల పంట
- రాత్రివేళ జోరుగా మట్టి దందా పట్టించుకోని రెవెన్యూ
- చీకటి దందాకు అడ్డుకట్ట పడేనా
- అక్రమంగా తరలిస్తున్న మట్టి
- ప్రభుత్వ ఆదాయానికి భారీ గండి




2







# పీఎస్ 'దోస్తీ' బాగోతంపై ఇంటెలిజెన్స్ ఆరా!

## ఖాకీల పేరు చెప్పి సాగిన అరాచకాలపై విచారణ


4 సిరి | www.siridaily.com

పోలీస్ స్టేషన్ నా కంట్రోల్...!



- రంగంలోకి దిగిన నిఘా వర్గాలు
- ఎస్పీ విజిట్ సమయంలో సాయికుమార్‌కు 'రెడ్ కార్పెట్' ఎందుకు?
- శాఖ పరువు తీస్తున్న అనధికార పెత్తనం
- చర్యలకు సిద్ధమైన జిల్లా పోలీస్ బాస్
- సిరి న్యూస్ కథనానికి స్పందించిన ఉన్నతాధికారులు

7

'నేను ఏది చెబితే అది హత్నూర పోలీస్ స్టేషన్‌లో జరుగుతుంది' అని విర్రవీగిన వల్లిగారి సాయికుమార్ ఉదంతం ఇప్పుడు సంగారెడ్డి జిల్లా పోలీస్ శాఖలో కలకలం రేపుతోంది. 'సిరి న్యూస్' కథనాలతో కదిలిన జిల్లా పోలీస్ యంత్రాంగం, నిందితుడికి అండగా నిలిచిన పోలీసు అధికారుల పాత్రపై లోతైన విచారణకు ఆదేశించింది. ముఖ్యంగా ఎస్పీ ఈ వ్యవహారాన్ని సీరియస్ గా తీసుకోవడంతో హత్నూర పోలీస్ స్టేషన్‌లో గత కొంతకాలంగా సాగుతున్న 'అనధికార' పెత్తనంపై ఇంటెలిజెన్స్ వర్గాలు ఆరా తీస్తున్నాయి.

(ప్రత్యేక ప్రతినిధి-సిరి న్యూస్)



## పటాన్‌చెరు సర్కిల్‌లో
# నోటీసుల నాటకం?

### తెల్లాపూర్ డివిజన్‌లో అక్రమ షెడ్ల వ్యవహారంపై ప్రశ్నలు

- నోటీసులు ఇచ్చి ఫైల్ మూసేసినట్టేనా?
- కూల్చివేతలేం లేవు.. షెడ్లు యథాతథం
- చర్యలపై అనుమానాలు వ్యక్తం చేస్తున్న స్థానికులు
- అమలు దశలో ఎక్కడ లోపం ?

8

రామచంద్రపురం, (సిరిన్యూస్): నోటీసులు జారీ అయ్యాయి... కానీ అమలు ఎక్కడ? తెల్లాపూర్ డివిజన్‌లో అక్రమంగా నిర్మించిన షెడ్ల వ్యవహారం ఇప్పుడు ఇదే ప్రశ్న చుట్టూ తిరుగుతోంది. అధికారుల చర్యలు ప్రారంభించినట్టే కనిపించినా, ఫలితాలు మాత్రం కనిపించకపోవడం స్థానికుల్లో సందేహాలకు దారి తీస్తోంది. అక్రమంగా నిర్మితమవుతున్న షెడ్లపై సిరి దినపత్రికలో ప్రచురితమైన కథనాలకు జీహెచ్‌ఎంసీ అధికారులు స్పందించారు. పటాన్‌చెరు సర్కిల్-46 డిప్యూటీ కమిషనర్ జ్యోతిరెడ్డి ఈ విషయంపై స్పందించి సంబంధిత నిర్మాణాలకు ఇప్పటికే నోటీసులు జారీ చేసినట్లు తెలిపారు. నోటీసుల తర్వాత చర్యలు ఎక్కడిదాకా వెళ్లాయి అన్నది ఇప్పుడు కీలకంగా మారింది.



# సుమతి ఐపీఎస్!

## ఖాకీ సామ్రాజ్యంలో సరికొత్త మైలురాయి

### హైదరాబాద్ పోలీస్ చరిత్రలో 200 ఏళ్ల తర్వాత మహిళా నాయకత్వానికి పట్టాభిషేకం

- మల్కాజిగిరి తొలి మహిళా కమిషనర్‌గా బాధ్యతలు
- గ్రూప్-1 డీఎస్పీ నుంచి కమిషనర్ వరకు..
- 591 మంది మావోయిస్టుల లొంగుబాటులో కీలక పాత్ర
- టెక్నాలజీ వినియోగంలో సిద్ధహస్తురాలు
- ఏఐ డ్రోన్లతో మేడారం జాతర పర్యవేక్షణ
- షీ టీమ్స్ బలోపేతం, మహిళా భద్రతే ప్రథమ ప్రాధాన్యం
- మల్కాజిగిరి శాంతిభద్రతలపై 'మహిళా బాస్' ముద్ర
- యూనిఫాం వెనుక మనిషిని చూసే మానవీయ దృక్పథం
- ఫ్రెండ్లీ పోలీసింగ్‌కు సరికొత్త అర్థం

వివరాలు 9 లో

(ప్రత్యేక ప్రతినిధి-సిరిన్యూస్) తెలంగాణ రాష్ట్ర పోలీస్ వ్యవస్థలో ఒక చారిత్రాత్మక మార్పు చోటుచేసుకుంది. దాదాపు రెండు శతాబ్దాల చరిత్ర కలిగిన హైదరాబాద్ పోలీస్ విభాగాలలో, కీలకమైన మల్కాజిగిరి పోలీస్ కమిషనరేట్ బాధ్యతలను బడుగుల సుమతి ఐపీఎస్ చేపట్టారు. మల్కాజిగిరి కమిషనర్‌గా నియమితులైన తొలి మహిళా అధికారిగా ఆమె రికార్డు సృష్టించారు. 2026 ఏప్రిల్ 24న రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ఐపీఎస్ అధికారుల భారీ బదిలీలలో భాగంగా సుమతికి ఈ కీలక బాధ్యతలను అప్పగించారు. అప్పటి వరకు కమిషనర్‌గా ఉన్న అవినాష్ మహంతి స్థానంలో ఆమె పగ్గాలు చేపట్టారు.



# జిన్నారంలో ఆగని మట్టి దోపిడీ




### నిద్రపోతున్న యంత్రాంగం...
### నిద్ర లేకుండా చేస్తున్న మట్టి మాఫియా

- చీకటి పడితే చాలు జెసిబిల మోత టిప్పర్ల హడావుడి
- నేల తల్లికి కన్నం మట్టి మాఫియా కు కాసుల పంట
- రాత్రివేళ జోరుగా మట్టి దందా పట్టించుకోని రెవెన్యూ
- చీకటి దందాకు అడ్డుకట్ట పడేనా
- అక్రమంగా తరలిస్తున్న మట్టి
- ప్రభుత్వ ఆదాయానికి భారీ గండి

**జిన్నారం మే 3 సిరి న్యూస్** : జిన్నారం మండల కేంద్రంలోని కొడకంచి, మాదారం గ్రామ సమీపంలోని పెద్దవాగు నుండి నల్ల మట్టి జోరుగా నడుస్తుంది. రాత్రివేళ యదేచ్చగా తవ్వకాలు పగలు నిశ్శబ్దంగా ఉంటూ రాత్రి 10 గంటల తర్వాత జెసిబిలు పొక్లైన్లతో వందలాది టిప్పర్ల మట్టిని వాగులో నుండి తరలిస్తున్నారు. అధికారుల నిర్లక్ష్యం సరిహద్దు సాకు ఫిర్యాదు చేస్తే ఆ ప్రాంతం మా పరిధిలోకి రాదు అని ఒకరు కాదు అది వాళ్లకి వస్తుందని మరొకరు అధికారులు కాలయాపన చేస్తుండడంతో మాఫియా పని సులువు అవుతుంది. ప్రభుత్వ సంపద దోపిడీ ఎలాంటి అనుమతులు లేకుండా రాయల్టీ చెల్లించకుండా కోట్ల రూపాయల విలువైన నల్ల మట్టిని ఇటుక బట్టీలకు విక్రయిస్తున్నారు. పర్యావరణ విధ్వంసం విచ్చలవిడిగా వాగుల్లో తవ్వకాల వల్ల భూగర్భజల మట్టం పడిపోవడమే కాకుండా పెద్దపెద్ద గోతులు ఏర్పడి పశువులకు స్థానికులకు ప్రమాదంగా మారుతున్నాయని ప్రజలు అగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ధ్వంసం అవుతున్న రహదారులు పరిమితికి మించి లోడుతో వెళుతున్న టిప్పర్ల వల్ల గ్రామాల్లోని అంతర్గత రహదారులు పూర్తిగా గుంతల మయంగా మారుతున్నాయి. కోట్ల రూపాయలు పెట్టి టెండర్లు పాడి రోడ్డు వేస్తుంటే ఆ రోడ్లు కాస్త నరకప్రాయంగా మారుతున్నవి. స్థానికుల ఆందోళన రోడ్లపై మట్టి ఇష్ట రాజ్యాంగ పారబోస్తూ వెళ్తున్న టిప్పర్లు. అర్ధరాత్రి వాహనాల శబ్దంతో ఇబ్బంది పడుతున్నామని గ్రామస్తులు మట్టి తిప్పర్లను అడ్డుకుంటే మాఫియా ముఠాలు బెదిరింపులకు పాల్పడుతున్నారని గ్రామస్తులు వాపోతున్నారు. పోలీస్ పెట్రోలింగ్ పెంచాలి రాత్రి వేళల్లోనే ఈ దందా ఎక్కువగా జరుగుతున్నందున సరిహద్దు ప్రాంతాల్లో మరియు ప్రధాన రహదారులపై పోలీసునిగా పెంచాలని ఆక్రమంగా తరలిస్తున్న టిప్పర్లను సీజ్ చేయాలని విజ్ఞప్తి చేస్తున్నారు. రెవిన్యూ అధికారుల మౌనం పై విమర్శలు నిత్యం వందలాది వాహనాల్లో మట్టి తరుగుతున్న రెవెన్యూ అధికారులు క్షేత్రస్థాయిలో తనిఖీలు చేయకపోవడంపై గ్రామస్తులు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు అధికారుల పర్యవేక్షణ ఉంటేనే ఈ అక్రమాలకు అడ్డుకట్ట పడుతుందని వారు అభిప్రాయపడుతున్నారు.

# షార్ట్ సర్క్యూట్ తో పురిగుడిసె దగ్ధం



**మెదక్,03(సిరిన్యూస్)** ప్రమాదవశాస్తు షార్ట్ సర్కుట్ తో పురి గుడిసె దగ్ధమైన సంఘటన చిన్నశంకరంపేట్ మండలంలోని మల్లుపల్లి గ్రామంలో చోటుచేసుకుంది.స్థానికులు కుటింబీకుల వివరాలు ప్రకారం గ్రామానికి చెందిన అరికెల నాగమణిరమేష్ పని నిమ్మితం బయటకు వెళ్లి ఇంటికి వచ్చేలోపు నివాస పురిగుడిసె షార్ట్ సర్క్యూట్ తో పూర్తిగా దగ్ధం అయింది.అందులోని నిత్యవసర వస్తువులు, బట్టలు, బంగారం,వెండి, లక్ష రూపాయల నగదు కాలిపోయాయన్నారు. ప్రభుత్వం స్పందించి బాధితులకు ఆదుకొని ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయాలని గ్రామ సర్పంచ్ ఇమ్మడి నరేష్ ప్రభుత్వాన్ని కోరారు.

# జొన్నల కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేయాలి

**మునిపల్లి, మే 3 (సిరి న్యూస్):** మునిపల్లి మండలంలోని మొద్దుంపల్లి గ్రామానికి చెందిన రైతు వేంపల్లి ఈశ్వరయ్య జొన్నల కొనుగోలు కేంద్రాన్ని వెంటనే ఏర్పాటు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. రైతులు పండిం చిన జొన్నలకు సరైన ధరతో పాటు కొనుగోలు ప్రక్రియను త్వరగా పూర్తి చేయాలని అన్నారు.కొనుగోలు చేసిన ధాన్యానికి సంబంధించిన చెల్లింపులు ఆలస్యం కాకుండా త్వరగా అందిస్తే బ్యాంకుల్లో ఉన్న రుణాలను చెల్లించి, వచ్చే పంట సీజన్‌కు భూములను దున్నుకొని సన్నద్ధం కావడానికి ఉపయోగపడుతుందని తెలిపారు. రైతుల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకొని అధికారులు తక్షణ చర్యలు తీసుకోవాలని కోరారు.



# ఆధ్యాత్మిక అభివృద్ధికి ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి కృషి

- – కన్యకా పరమేశ్వరి దేవాలయ నిర్మాణానికి శంకుస్థాపన
- – నియోజకవర్గంలో దేవాలయాల నిర్మాణాలకు సంపూర్ణ సహకారం



**రామచంద్రపురం,(పటాన్చెరు), మే 3 (సిరి న్యూస్):** పటాన్చెరు నియోజకవర్గంలో ఆధ్యాత్మిక అభివృద్ధికి కృషి చేస్తూ నూతన దేవాలయాల నిర్మాణాలకు సహకారం అందిస్తున్నామని ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి తెలిపారు. జేపీ కాలనీ డివిజన్ పరిధిలోని పంచముఖి హనుమాన్ దేవాలయం ఎదురుగా నిర్మించ తలపెట్టిన కన్యకా పరమేశ్వరి దేవాలయ నిర్మాణ పనులకు ఆదివారం ఉదయం ఆయన శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, ప్రజల్లో భక్తి భావం పెంపొందించడం సమాజానికి ఎంతో అవసరమని పేర్కొన్నారు. ప్రస్తుత వేగవంతమైన జీవన శైలిలో మానసిక ప్రశాంతత కోసం ప్రతి ఒక్కరూ ఆధ్యాత్మికత వైపు దృష్టి సారించాలని సూచించారు. పటాన్చెరు నియోజకవర్గ వ్యాప్తంగా సొంత నిధులతో 220కి పైగా దేవాలయాలు నిర్మించినట్లు ఆయన గుర్తు చేశారు. రాబోయే రోజుల్లోనూ మరిన్ని దేవాలయాల నిర్మాణాలకు సంపూర్ణ సహకారం అందిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ విజయ్ కుమార్, ఆర్య వైశ్య సంఘం ప్రతినిధులు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు



# పైతర లో కళ్యాణ మండపం ప్రారంభోత్సవం

- పాల్గొన్న మెదక్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఆంజనేయులు గౌడ్

**కుల్చారం మే 3 (సిరి న్యూస్)** కొల్చారం మండలం పైతర గ్రామంలో శ్రీ భ్రమరాంబిక మల్లికార్జున స్వామి కళ్యాణం మరియు నూతన కళ్యాణ మండపం ప్రారంభోత్సవంలో అతిధులుగా పాల్గొన్న మెదక్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఆంజనేయులు గౌడ్, జిల్లా పైతర గ్రామ సర్పంచ్ రవితేజ రెడ్డి కాంగ్రేస్ పార్టీ కార్యదర్శి పుల్లబోయిన దుర్గేష్ ముదిరాజ్. ఈ కార్యక్రమంలో కౌడిపల్లి డివిజన్ బ్లాక్ కాంగ్రేస్ మాజీ అధ్యక్షులు, కొల్చారం మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, పైతర గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.





# 300 కోట్ల రూపాయలతో రామాయంపేట అభివృద్ధి

- ఒకటో వార్డులో 25 లక్షలతో
- సిసి రోడ్లు, డ్రైనేజీ పనులు
- ఏడవ వార్డు కౌన్సిలర్
- గజవాడ నాగరాజు గుప్తా వెల్లడి

రామాయంపేట, మే 3 (సిరి న్యూస్) అభివృద్ధి లక్ష్యంగా మెదక్ ఎమ్మెల్యే డాక్టర్ మైనంపల్లి రోహిత్ రావు పని చేస్తున్నారని, రామాయంపేట మండలంలో 300 కోట్ల రూపాయలతో అభివృద్ధి పనులు కొనసాగుతున్నాయని రామాయంపేట మున్సిపల్ ఏడవ వార్డు కౌన్సిలర్ గజవాడ నాగరాజు గుప్తా అన్నారు. మెదక్ జిల్లా రామాయంపేట మున్సిపాలిటీ పరిధిలో ఆదివారం అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. పట్టణ ప్రగతి నిధుల ద్వారా మంజూరైన 25 లక్షల రూపాయలతో ఒకటో వార్డు లో సీసీ రోడ్లు, డ్రైనైజ్ నిర్మాణ పనులను మున్సిపల్ ఏడో వార్డు కౌన్సిలర్ గజవాడ నాగరాజు గుప్తా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎమ్మెల్యే రోహిత్ రావు అభివృద్ధి లక్ష్యంగా పనిచేస్తున్నారని పేర్కొన్నారు. రామాయంపేట మండల కేంద్రంలో 220 కోట్లతో ఇంటిగ్రేటెడ్ కాంప్లెక్స్ స్కూల్ నిర్మాణ పనులు కొనసాగుతున్నాయని నాలుగు కోట్ల 30 లక్షలతో డిగ్రీ కళాశాల నిర్మాణ పనులు త్వరలోనే ప్రారంభమవుతాయన్నారు. మున్సిపాలిటీకి ప్రత్యేక నిధులు కేటాయించి అభివృద్ధి చేస్తున్నారని పేర్కొన్నారు. అభివృద్ధి లక్ష్యంగా పనిచేస్తున్న ఎమ్మెల్యే రోహిత్ రావుకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు.రామాయపేటకు మరిన్ని నిధులు తీసుకొచ్చి ఆదర్శవంత మున్సిపాలిటీగా తీర్చిదిద్దుతామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్ లు గజవాడ నాగరాజు, దేవుని రంజిత్, రవి నాయక్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు రమేష్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు చింతల స్వామి, కోఆప్షన్ సభ్యులు దేమె యాదగిరి, మహమ్మద్ గౌస్,, కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు చింతల యాదగిరి, జిల్లా కార్యదర్శి పోచమ్మల గణేష్, నాయకులు బైరం కుమార్, ఓద్ది స్వామి, బుర్ర అనిల్ కుమార్. తదితరులు పాల్గొన్నారు.

## పేద ప్రజల సొంతింటి కల నెరవేరింది.. మెదక్ శాసనసభ్యుడు

డా. మైనంపల్లి రోహిత్ రావు ఆదేశాల మేరకు పార్టీలకు అతీతంగా ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేయించి,రామాయంపేట మున్సిపాలిటీ పరిధిలో 6వ వార్డులో మ్యథరి కిషన్ ఇందిరమ్మ ఇళ్లు గృహ ప్రవేశ కార్యక్రమాన్ని మున్సిపల్ పాలకమండలి సభ్యులు ప్రారంభించారు. రామాయంపేట పట్టణంలో అర్హులైన వారందరికీ ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేయడం జరుగుతుందని వారు తెలిపారు.

# కుళ్లిన పండ్లతో జ్యూస్ విక్రయాలు

- ప్రయాణికుల ప్రాణాలతో చెలగాటం
- బస్ స్టేషన్లు, చౌరస్తాల, ఆటో స్టాండ్ల వద్ద, నాసిరకం పానీయాలు
- అధికారుల నిర్లక్ష్యంపై ఆగ్రహం



**హత్నూర, మే 03,(సిరి న్యూస్)**ఎండల తీవ్రత పెరుగుతున్న వేళ దాహార్తిని తీర్చుకునేందుకు ప్రజలు కొనుగోలు చేస్తున్న జ్యూస్, మజ్జిగ, నిమ్మరసాలు ప్రాణాంతకంగా మారుతున్నాయి. హత్నూర మండలంలోని గ్రామాలలో ముఖ్యంగా దౌల్తాబాద్ బస్ స్టేషన్లు, చౌరస్తాలు ,ఆటో స్టాండ్లు చోట ప్రజలు అధికంగా రాకపోకలు చేసే ప్రదేశాల్లో కొంతమంది వ్యాపారులు ఫ్రూట్ జ్యూస్ సెంటర్లు పెట్టి . కుళ్లిపోయిన పండ్లతో పానీయాలు తయారు చేసి విక్రయిస్తున్నట్లు ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి.

### కుళ్లిన పండ్లతో జ్యూస్ తయారీ

స్థానికంగా ఏర్పాటు చేసిన ఫ్రిజ్‌లలో నిల్వ చేసిన జ్యూస్‌లలో కుళ్లిపోయిన అరటి, ద్రాక్ష, దానిమ్మ, ఆపిల్ వంటి పండ్లను ఉపయోగిస్తున్నారని ప్రయాణికులు చెబుతున్నారు. ఫ్రూట్ సలాడ్ పేరుతో అమ్ముతున్న వాటిలో కూడా పాడైపోయిన పండ్లను చక్కెర బదులుగా శక్రీన్ వంటి రసాయన పదార్థాలతో తియ్యగా చేసి విక్రయిస్తున్నరు.

### నిమ్మరసం పేరుతో కెమికల్ మిశ్రమం

'నిమ్మరసం' పేరుతో అమ్ముతున్న పానీయాల్లో అసలు నిమ్మకాయలు ఉపయోగించకుండా కేవలం కెమికల్ ఫ్లేవర్‌లతో తయారు చేస్తున్నారు . ఇదే విధంగా 'నీమ్మ రసం' వంటి పేర్లతో వినియోగదారులను ఆకర్షిస్తూ మోసం చేస్తున్నారు.

### కాలం చెల్లిన పెరుగుతో మజ్జిగ

మజ్జిగ పేరుతో అమ్ముతున్న పానీయాల్లో కాలం చెల్లిన పెరుగును తక్కువ ధరకు కొనుగోలు చేసి, కుళ్లిపోయిన కొత్తిమీర, పుదీనా వంటి కలిపి తయారు చేస్తున్నారు.

### బాదం మిల్క్‌లో బాదం లేదు!

'బాదం మిల్క్' పేరుతో అమ్ముతున్న పానీయాల్లో బాదం లేకుండానే కేవలం ఫ్లేవర్‌లు కలిపి తయారు చేసి విక్రయిస్తున్నారు.ఈగలు వాలిన పానీయాలు ,దుమ్ము ధూళి పడిన పానీయాలు విక్రయాలు చూస్తున్నారు. ఈ విధంగా నాసిరకం పదార్థాలతో తయారైన పానీయాలు ఆరోగ్యానికి హానికరమని తెలిసిన అమ్ముతున్నారు.దీని వల్ల

### రోగాల బారిన పడుతున్న ప్రజలు

ఎండల తీవ్రతలో దాహం తీర్చుకునేందుకు వీటిని సేవిస్తున్న ప్రయాణికులు కడుపు నొప్పులు, వాంతులు, జ్వరాలు వంటి సమస్యలతో ఆసుపత్రులను ఆశ్రయిస్తున్న ఘటనలు పెరుగుతున్నాయి. ముఖ్యంగా పిల్లలు, వృద్ధులు తీవ్రంగా ప్రభావితమవుతున్నారని సమాచారం.కనీసం చేతులకు గ్లౌజులు, నెత్తిపై కవర్ వంటి సేఫ్టీ వట్టి ఏమి ధరించకుండా జాగ్రత్తలు పాటించకుండా ప్రవర్తిస్తున్నారు.

### అధికారుల నిర్లక్ష్యంపై విమర్శలు

ఇలాంటి ఘటనలు జరుగుతున్నప్పటికీ సంబంధిత ఆహార భద్రతా అధికారులు, చర్యలు తీసుకునే సిబ్బంది తనిఖీలు నిర్వహించకపోవడం పై ప్రజలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. నాసిరకం ఆహార పదార్థాలను విక్రయిస్తున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు. ప్రజల ఆరోగ్యంతో సంబంధం ఉన్న ఈ అంశంపై అధికారులు తక్షణమే స్పందించి తనిఖీలు నిర్వహించాల్సిన అవసరం ఉందని స్థానికులు కోరుతున్నారు.

## పోచమ్మ గుడి నిర్మాణానికి భూమి పూజ

- గుమ్మడిదలకు నేడు ఎమ్మెల్యే రాక



**గుమ్మడిదల మే 3 ( సిరి న్యూస్ ):** మండల కేంద్రమైన గుమ్మడిదలతో పాటు దోమడుగు గ్రామానికి నేడు ఎమ్మెల్యే హాజరవుతున్నట్లు బి ఆర్ ఎస్ మండల పార్టీ అధ్యక్షులు కొత్తపల్లి ప్రభాకర్ రెడ్డి తెలిపారు. పటాన్చెరు నియోజ క వ ర్గ ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి గుమ్మడిదల లోని పోచమ్మ తల్లి గుడి భూమి పూజ, దోమడుగులోని నల్లకుంట చెరువు సుందరీకరణం పనులకు శంకుస్థాపన కార్యక్రమంకు హాజరవుతున్నట్లు తెలిపారు. మున్సిపాలిటీ లోని చైర్మన్ , వైస్ చైర్మన్, కౌన్సిలర్స్ , కో ఆప్షన్ మెంబెర్స్, సర్పంచ్ లు, ఉప సర్పంచ్ లు, వార్డ్ మెంబర్స్, నాయకులు, కార్యకర్తలు హాజరై విజయవంతం చేయాలని ఆయన కోరారు.

## జనాభా గణన దేశాభివృద్ధికి కీలకమైన ప్రక్రియ

- గుమ్మడిదల తహసిల్దార్ పరమేశం



**గుమ్మడిదల మే 3 (సిరి న్యూస్)**జనాభా గణన 2027 (మొదటి దశ)లో భాగంగా గుమ్మడిదల మండలంతోపాటు మున్సిపాలిటీకి చెందిన ఎన్యుమరేటర్లుకు, సూపర్వైజర్ల శిక్షణా కార్యక్రమం దొమడుగులోని పుల్లారెడ్డి ఫార్మసీ ఇన్స్టిట్యూట్ లో ప్రారంభమైంది. రూరల్ ఏరియా ఇంచార్జ్ అధికారి గుమ్మడిదల తహసిల్దార్ పరమేశం, మున్సిపల్ కమిషనర్ దశరథ, జిల్లా శిక్షణ అధికారి అమరేందర్ రెడ్డి నేతృత్వంలో జరిగిన క్షేత్రస్థాయి సిబ్బందికి జనాభా గణన ప్రక్రియపై సమగ్ర అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా తహసిల్దార్ మాట్లాడుతూ జనాభా గణన అనేది దేశాభివృద్ధికి అత్యంత కీలకమైన ప్రక్రియ అని ఎన్యుమరేటర్లు ఎంతో బాధ్యతగా సమాచారాన్ని సేకరించాలని సూచించారు. మున్సిపల్ కమిషనర్ మాట్లాడుతూ సర్వేకు వచ్చే సిబ్బందికి అవసరమైన అన్ని వసతులను మున్సిపాలిటీ తరపున కల్పిస్తున్నట్లు తెలిపారు. శిక్షణ ట్రేనిలు ఎ.వి.ఎస్.ఎన్. ప్రసాద్, వి రామచంద్ర రెడ్డి మాట్లాడుతూ 2027 జనాభా గణన పరిచయం ప్రాముఖ్యతను వివరించడం జరిగింది. ఈ గణన సమయంలో ఇలాంటి సాంకేతిక పదాలను వాడుకోవాలని అంశంపై వివరించడం జరిగింది. మొదట సర్వే చేయకుండా ముందు అభ్యర్థుల క్షేత్రస్థాయి పరిశీలన, సర్వేకు కేటాయించిన గ్రామాల మ్యాపుల తయారీని మొదట ఏర్పాటు చేసుకోవాలి. మొబైల్ యాప్ ద్వారా ఈ సర్వేను చేసుకునే విధంగా ఇన్సలేషన్ మరియు యాప్ వినియోగం గురించి శిక్షణ ఇవ్వడం జరిగింది. ఈ శిక్షణా కార్యక్రమం మే 4, 5 తేదీలలో కూడా కొనసాగుతుందని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో శ్రీలత, కృష్ణ ఆదిత్య, మండలం మున్సిపల్ సిబ్బంది, సూపర్వైజర్లు మరియు ఎన్యుమరేటర్లు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# ఒక్కసారైనా హజ్ యాత్ర చేయాలి

- హజ్ యాత్రికులకు ఘన సన్మానం, శుభాకాంక్షలు
- మాజీ డిప్యూటీ స్పీకర్ యం. పద్మా దేవేందర్‌రెడ్డి

**మెదక్ , మే,03(సిరిన్యూస్)** ప్రతి ముస్లిం తన జీవితకాలంలో ఒక్కసారైనా హజ్ యాత్ర చేయడం ఒక పవిత్రమైన ఆధ్యాత్మిక కర్తవ్యమని మాజీ డిప్యూటీ స్పీకర్ యం. పద్మా దేవేందర్‌రెడ్డి పేర్కొన్నారు.మెదక్ జిల్లా కేంద్రంలోని షాదీఖానాలో బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో హజ్ యాత్రకు వెళ్లే యాత్రికులను ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. హజ్ యాత్ర ముస్లింలకు అత్యంత పవిత్రమైనదిగా భావించబడుతుందని, అల్లాహ్‌కు మరింత దగ్గరయ్యే అవకాశం ఈ యాత్ర ద్వారా లభిస్తుందని తెలిపారు. జిల్లావ్యాప్తంగా ఈ ఏడాది పలు మంది ముస్లింలు హజ్ యాత్రకు వెళ్తున్నారని, ఇది జిల్లాకు గర్వకారణమని అన్నారు. యాత్రలో శారీరక, మానసిక సిద్ధతతో పాటు క్రమశిక్షణ అత్యంత ముఖ్యమని సూచించారు. హజ్ యాత్రను విజయవంతంగా పూర్తి చేసుకుని సురక్షితంగా తిరిగి రావాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో ముస్లిం మత పెద్దలు,మౌలానా జావీద్ అలీ,ఖాజీ మొయిజ్, ముఫ్తీ సాబేర్, పట్టణ పార్టీ కన్వీనర్ కౌన్సిలర్ మామిండ్ల. ఆంజనేయులు,మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ అక్కిరెడ్డి. కృష్ణారెడ్డి, కో కన్వీనర్లు గడ్డమీది. కృష్ణ గౌడ్, లింగారెడ్డి,మున్సిపల్ కౌన్సిలర్లు జుబెర్ అహ్మద్, సోహెల్, బట్టి. ఉదయ్ కుమార్,దీపక్ కుమార్, మాజీ కౌన్సిలర్ మాయ మల్లేశం,భీమరి.కిషోర్,నాయకులు హామీద్, సాదిక్ అలీ, ఫాజిల్, ఇందాద్, ఇస్మాయిల్, మహమ్మద్, ఫరూక్, అమీర్, సర్దార్,సాయి కుమార్, వనం.లత తదితరులు పాల్గొన్నారు.



# ఉపాధి హామీ పనులు గ్రామాభివృద్ధికి పునాది

**గుమ్మడిదల,ఏప్రిల్ 3( సిరి న్యూస్)** ఉపాధి హామీ పథకం ద్వారా గ్రామీణ ప్రజలకు ఉపాధి అవకాశాలు కల్పించడం ప్రభుత్వ ప్రధాన లక్ష్యాలలో ఒకటిగా ఉందని ఆనంతారం గ్రామ సర్పంచ్ కొమ్ము శ్రీనివాస్ తెలిపారు. గుమ్మడిదల మండల పరిధిలోని అనంతారం గ్రామంలో జరుగుతున్న ఉపాధి హామీ పథకం పనులను సిజిఆర్ ట్రస్ట్ చైర్మన్ గోవర్ధన్ రెడ్డి, ఉపసర్పంచ్ యాదిరెడ్డి, వార్డు సభ్యుడు రామగాల్ల రాములు కలిసి పనులను పర్యవేక్షించారు. సర్పంచ్ మాట్లాడుతూ గ్రామంలో జరుగుతున్న పనులు సక్రమంగా కొనసాగుతున్నాయా లేదా అన్నది ప్రత్యక్షంగా తెలుసుకోవడం ఎంతో ముఖ్యమని పేర్కొన్నారు. ఉపాధి హామీ పథకం ద్వారా గ్రామంలోని నిరుద్యోగులకు ఉపాధి లభించడంతో పాటు గ్రామ అభివృద్ధి పనులు కూడా వేగవంతంగా జరుగుతున్నాయని తెలిపారు. ప్రభుత్వం అందిస్తున్న ఈ అవకాశాన్ని ప్రతి అర్హుడైన వ్యక్తి వినియోగించుకోవాలని సూచించారు. పర్యటనలో భాగంగా అక్కడ పనిచేస్తున్న కార్మికులతో మాట్లాడి వారి సమస్యలు అవసరాలు అడిగి తెలుసుకున్నారు. కార్మికులు తమకు అవసరమైన సౌకర్యాలు, వేతనాల చెల్లింపుల గురించి తమ అభిప్రాయాలను వెల్లడించారు. సమస్యలను పరిష్కరించేందుకు తక్షణ చర్యలు తీసుకుంటామని సర్పంచ్ హామీ ఇచ్చారు. గ్రామాభివృద్ధి, ప్రజల సంక్షేమం కోసం అందరూ కలిసి పనిచేయాలని, ప్రభుత్వ పథకాలను సక్రమంగా అమలు చేయడంలో గ్రామ ప్రజల సహకారం ఎంతో అవసరమని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామస్థులు జింక గోపాల్, పెరుగు లక్ష్మణ్, మన్నే మహేష్, తలారి మహేష్, చెంది ప్రభాకర్, కొమ్ము ప్రవీణ్, కుర్మ బుచ్చయ్య, పెరుగు జైపాల్ తదితరులు పాల్గొన్నారు.







# ప్రశాంతంగా నీట్ పరీక్ష

- 465 మంది పరీక్షలకు హాజరు,14 మంది గైర్హాజరు
- పరీక్షా కేంద్రాన్ని పరిశీలించిన అదనపు కలెక్టర్ నగేష్, మెదక్ ఆర్డీవో రమాదేవి

**మెదక్ మే,03(సిరిన్యూస్)** జిల్లాలో నిర్వహించిన నీట్ పరీక్ష ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు తలెత్తకుండా ప్రశాంత వాతావరణంలో జరిగిందని అదనపు కలెక్టర్ నగేష్ , మెదక్ ఆర్డీవో రమాదేవి తెలిపారు. ఆదివారం జిల్లాలో నీట్ పరీక్ష జరుగుతున్న మెదక్ జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ డిగ్రీ కాలేజ్, నీట్ పరీక్ష కేంద్రాన్ని అదనపు కలెక్టర్ పరిశీలించారు, ఈ సందర్భంగా పరీక్ష కేంద్రాల్లో ఏర్పాటు చేసిన సీసీ కెమెరాల పనితీరును సంబంధిత అధికారులను అడిగి తెలుసుకున్నారు బయోమెట్రిక్ వినియోగించిన విధానాన్ని
పరిశీలించి.అలాగే పరీక్షలకు ఎంతమంది విద్యార్థులు హాజరు అయ్యారు ,గైర్హాజరు శాతం వివరాలను కలెక్టర్ తెలుసుకున్నారు. ఈ పరీక్షకు మొత్తం 479 మంది అభ్యర్థులు హాజరు కావాల్సి ఉండగా 465 హాజరయ్యారని, 14 మంది గైర్హాజరైనట్లు వెల్లడించారు. పరీక్షలు పూర్తి అయ్యేంతవరకు విద్యార్థులకు ఎటువంటి అంతరాయం, సమస్యలు ఉత్పన్నం కలుగకుండా ఇన్విజిలేటర్లు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. పరీక్షా కేంద్రాల వద్ద ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా సీసీ కెమెరాల నిఘాతోపాటు గట్టి పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేశామని అదనపు కలెక్టర్ పేర్కొన్నారు. పరీక్ష పారదర్శకంగా, ప్రశాంత వాతావరణంలో జరిగినట్లు తెలిపారు. నిబంధనలకు విరుద్ధంగా ఇతరులను పరీక్షా కేంద్రాలలోకి అనుమతించకూడదని స్పష్టం చేశారు. మెదక్ ఆర్డీవో రమాదేవి నీట్ పరీక్షా కేంద్రాన్ని పరిశీలించారు.ప్రశాంత వాతావరణంలో పరీక్షలు నిర్వహించేందుకు పటిష్ట ఏర్పాట్లు చేశామన్నారు . ఆర్డీవో వెంట తాసిల్దార్ లక్ష్మణ్ బాబు నీట్ పరీక్ష కేంద్ర నిర్వాహకులు ఇతర పోలీసు అధికారులు, నీట్ , ఇతర సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# హేమా పరిశ్రమలో అగ్నిప్రమాదం

- ! షార్ట్ సర్క్యూట్ తో 4,5 కోట్ల ఆస్థి నష్టం



**కొండాపూర్, మే 3(సిరి న్యూస్ ):** పరిశ్రమలో ఒక్కసారిగా మంటలు అంటుకొని పూర్తిగా దగ్ధమైన సంఘటన కొండాపూర్ పోలీస్ స్టేషన్ లో చోటు చేసుకున్నది. ఎస్ఐ సోమేశ్వరి తెలిపినా వివరాలు..మల్లేపల్లి శివారులో హేమా ఇండస్ట్రీస్ (ప్లైవుడ్) పరిశ్రమలో అర్ధరాత్రి మంటలు చెలరేగినట్లు సమాచారం తెలిసిందని . పోలీస్ లు ఫైర్ సర్వీసులకు సమాచారంతో ఫైర్ సిబ్బంది సంఘటన స్థలానికి చేరుకుని మంటలను అదుపులోకి తీసుకువచ్చారు. ఈ అగ్ని ప్రమాదంలో ప్లైవుడ్ రామెటీరియల్స్, ఫిల్లింగ్ మెటీరియల్స్, ఫ్లష్ డోర్లు, యంత్రాలు, ఇతర సామగ్రి పూర్తిగా దగ్ధమయ్యాయి. అదృష్టవశాత్తూ ఈ ఘటనలో ఎటువంటి ప్రాణ నష్టం సంభవించలేదు. అలాగే పక్కనే ఉన్న గ్రీన్ క్రాఫ్ట్స్ కంపెనీకి కూడా మంటలు వ్యాపించి అక్కడి యంత్రాలు, స్టాక్ ఇతర సామగ్రి దగ్ధమయ్యాయి. ప్రాథమిక విచారణ ప్రకారం ఈ ఘటన షార్ట్ సర్క్యూట్ కారణంగా జరిగిందని తెలుస్తుంది. పూర్తి స్థాయి విచారణ చేసి నష్టం వివరాలు ఇంకా అంచనా వేయాల్సి ఉంటుందని ఎస్ఐ సోమేశ్వరి తెలిపారు.





# ప్రశాంత వాతావరణంలో నీట్ పరీక్షలు

- నీట్ పరీక్ష రాయాల్సిన అభ్యర్థులు 479
- 465 పరీక్షలకు హాజరు, 14 మంది గైర్హాజరు.
- పరీక్షా కేంద్రాన్ని పరిశీలించిన అదనపు కలెక్టర్ నగేష్, మెదక్ ఆర్డీవో రమాదేవి.



**మెదక్ ప్రతినిధి, మే03(సిరి న్యూస్)** జిల్లాలో నిర్వహించిన నీట్ పరీక్ష ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు తలెత్తకుండా ప్రశాంత వాతావరణంలో జరిగిందని అదనపు కలెక్టర్ మెంచు నగేష్ , మెదక్ ఆర్డీవో రమాదేవి తెలిపారు.ఆదివారం జిల్లాలో నీట్ పరీక్ష జరుగుతున్న మెదక్ జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ డిగ్రీ కాలేజ్, నీట్ పరీక్ష కేంద్రాన్ని అదనపు కలెక్టర్ పరిశీలించారు.ఈ సందర్భంగా పరీక్ష కేంద్రాల్లో ఏర్పాటు చేసిన సీసీ కెమెరాల పనితీరును సంబంధిత అధికారులను అడిగి తెలుసుకున్నారు.బయోమెట్రిక్ వినియోగించిన విధానాన్ని రిశీలించి...అలాగే పరీక్షలకు ఎంతమంది విద్యార్థులు హాజరు అయ్యారు ,గైర్హాజరు శాతం వివరాలను కలెక్టర్ తెలుసుకున్నారు.ఈ పరీక్షకు మొత్తం 479 మంది అభ్యర్థులు హాజరు కావాల్సి ఉండగా 465 హాజరయ్యారని, 14 మంది గైర్హాజరైనట్లు వెల్లడించారు.పరీక్షలు పూర్తి అయ్యేంతవరకు విద్యార్థులకు ఎటువంటి అంతరాయం, సమస్యలు ఉత్పన్నం కలుగకుండా ఇన్విజిలేటర్లు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులకు సూచించారు.ప్రభుత్వ నిబంధనలు తప్పక పాటించాలని తెలిపారు.పరీక్షా కేంద్రాల వద్ద ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా సీసీ కెమెరాల నిఘాతోపాటు గట్టి పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేశామని కలెక్టర్ పేర్కొన్నారు.పరీక్ష పారదర్శకంగా, ప్రశాంత వాతావరణంలో జరిగినట్లు తెలిపారు.నిబంధనలకు విరుద్ధంగా ఇతరులను పరీక్షా కేంద్రాలలోకి అనుమతించకూడదని స్పష్టం చేశారు.మెదక్ ఆర్డీవో రమాదేవి నీట్ పరీక్షా కేంద్రాన్ని పరిశీలించారు. ప్రశాంత వాతావరణంలో పరీక్షలు నిర్వహించేందుకు పటిష్ట ఏర్పాట్లు చేశామన్నారు .ఆర్డీవో వెంట తాసిల్దార్ లక్ష్మణ్ బాబు నీట్ పరీక్ష కేంద్ర నిర్వాహకులు ఇతర పోలీసు అధికారులు, నీట్ , ఇతర సంబంధిత అధికారులు, పాల్గొన్నారు.

# లైన్ ఇన్స్పెక్టర్ పట్నం శ్రీనివాస రెడ్డికి శ్రమశక్తి పురస్కారం



**రామాయంపేట, మే 3 (సిరి న్యూస్)** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మేడే సందర్భంగా కార్మికులకు ఇచ్చే అత్యంత ప్రతిష్టాత్మకమైన శ్రమ శక్తి పురస్కారానికి రామాయంపేట సబ్ స్టేషన్ కార్యాలయం లో పనిచేస్తున్న లైన్ ఇన్స్పెక్టర్ పట్నం శ్రీనివాస్ రెడ్డి ఎన్నికై, పురస్కారం అందుకున్నారు. శ్రమశక్తి పురస్కారం అవార్డు అందుకున్న 327 యూనియన్ తూప్రాన్ డివిజన్ సెక్రెటరీ, లైన్స్పెక్టర్ శ్రీనివాస్ రెడ్డి కి ఉద్యోగుల తరుపున అభినందనలు, శుభాకాంక్షలు తెలియజేశారు. అలాగే పట్నం శ్రీనివాస్ రెడ్డికి శ్రమశక్తి అవార్డు రావడం పట్ల tuwj (iju) రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు డి.జి.శ్రీనివాస శర్మ, మెదక్ జిల్లా ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ అధ్యక్షుడు ఏలేటి రాజశేఖర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి సుభాష్ చంద్రబోస్, ట్రాన్స్కో ఉద్యోగుల సంఘం నాయకులు, కార్మికులు హర్షం వ్యక్తం చేశారు.

# రెడ్ క్రాస్ మెంబర్‌షిప్ డ్రైవ్‌ను విజయవంతం చేయాలి

INDIAN RED CROSS SOCIETY
MEDAK DISTRICT-TS

- జిల్లా కలెక్టర్ ఆదేశాలతో అవగాహన కార్యక్రమం
- నెల రోజుల పాటు కలెక్టర్ కార్యాలయంలో స్పెషల్ డ్రైవ్

**రామాయంపేట,మే 3 (సిరి న్యూస్)** ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ రాష్ట్ర శాఖ చైర్మన్ దాన కిషోర్ ఆదేశాల మేరకు మెదక్ జిల్లాలో సభ్యత్వ నమోదును భారీగా పెంచడమే లక్ష్యంగా ప్రత్యేక మెంబర్‌షిప్ డ్రైవ్ చేపట్టనున్నట్లు ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ జిల్లా శాఖ అధ్యక్షుడు ఏలేటి రాజశేఖర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి సుభాష్ చంద్రబోస్, జిల్లా కోశాధికారి డి.జి.శ్రీనివాస శర్మ ఆదివారం ఒక ప్రకటనలో వెల్లడించారు. మే 1 నుండి మే 31 వరకు నెల రోజులపాటు నిర్వహించే ఈ డ్రైవ్ కోసం కలెక్టర్ కార్యాలయంలో ప్రత్యేకంగా ఒక నోడల్ ఆఫీసర్‌ను కలెక్టర్ నియమించనున్నట్లు వారు తెలిపారు.

### ప్రజావాణిలో అవగాహన కార్యక్రమం

శుక్రవారం, శనివారం రెడ్ క్రాస్ కార్యవర్గంతో నిర్వహించిన సమీక్షా సమావేశాల్లో జిల్లాలోని ప్రస్తుత సభ్యుల జాబితా, రాబోయే ప్రణాళికలపై చర్చించినట్లు వివరించారు. ఇందులో భాగంగా సోమవారం కలెక్టరేట్‌లో జరిగే 'ప్రజావాణి' కార్యక్రమానికి వచ్చే వివిధ శాఖల అధికారులకు రెడ్ క్రాస్ సేవా కార్యక్రమాలపై ఫ్లెక్సీల ద్వారా అవగాహన కల్పించనున్నామన్నారు. జిల్లాలోని అన్ని శాఖల అధికారులను ఇందులో భాగస్వాములను చేసి, నిర్దేశించిన లక్ష్యం దిశగా సభ్యత్వ నమోదును వేగవంతం చేస్తామని తెలిపారు సోమవారం ఉదయం ప్రజావాణిలో జరిగే ఈ మెంబర్‌షిప్ డ్రైవ్‌లో రెడ్ క్రాస్ మేనేజ్మెంట్ కమిటీ సభ్యులు, ఇతర వాలంటీర్లు పాల్గొనాలని కోరారు. కలెక్టర్ ఆదేశాల ప్రకారం పాల్గొనే సభ్యులందరూ తప్పనిసరిగా రెడ్ క్రాస్ అప్రాన్ (జాకెట్లు) ధరించి రావాలని కోరారు. మానవతా దృక్పథంతో చేసే ఈ సేవా కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములై మెదక్ జిల్లాను రాష్ట్రంలోనే ముందుంచాలన్నారు.




# పీఎస్ 'దోస్తీ' బాగోతంపై ఇంటెలిజెన్స్ ఆరా!

## ఖాకీల పేరు చెప్పి సాగిన అరాచకాలపై విచారణ

- రంగంలోకి దిగిన నిఘా వర్గాలు
- ఎస్పీ విజిట్ సమయంలో సాయికుమార్‌కు 'రెడ్ కార్పెట్' ఎందుకు?
- శాఖ పరువు తీస్తున్న అనధికార పెత్తనం
- చర్యలకు సిద్ధమైన జిల్లా పోలీస్ బాస్
- సిరి న్యూస్ కథనానికి స్పందించిన ఉన్నతాధికారులు

### చర్యలకు సిద్ధమవుతున్న పోలీస్ శాఖ

ప్రస్తుతం సాయికుమార్‌పై పలు సెక్షన్ల కింద కేసు నమోదు చేసిన పోలీసులు, అతనికి అండగా నిలిచిన శాఖలోని కొందరిపై చర్యలు తీసుకునే పనిలో పడ్డారు. పోలీస్ స్టేషన్లను సెటిల్‌మెంట్ అడ్డాలుగా మార్చే వారిని సహించేది లేదని ఎస్పీ సంకేతాలిచ్చారు. హత్నూర పోలీస్ స్టేషన్ చుట్టూ అల్లుకున్న ఈ అక్రమ దోస్తీపై ఇంటెలిజెన్స్ నివేదిక అందగానే, సాయి కుమార్ పై చర్యలు తీసుకునే అవకాశం ఉన్నట్లు విశ్వసనీయ సమాచారం.

(ప్రత్యేక ప్రతినిధి-సిరి న్యూస్): 'నేను ఏది చెబితే అది హత్నూర పోలీస్ స్టేషన్‌లో జరుగుతుంది' అని విర్రవీగిన వల్లిగారి సాయికుమార్ ఉదంతం ఇప్పుడు సంగారెడ్డి జిల్లా పోలీస్ శాఖలో కలకలం రేపుతోంది. 'సిరి న్యూస్' కథనాలతో కదిలిన జిల్లా పోలీస్ యంత్రాంగం, నిందితుడికి అండగా నిలిచిన పోలీసు అధికారుల పాత్రపై లోతైన విచారణకు ఆదేశించింది. ముఖ్యంగా ఎస్పీ ఈ వ్యవహారాన్ని సీరియస్ గా తీసుకోవడంతో హత్నూర పోలీస్ స్టేషన్‌లో గత కొంతకాలంగా సాగుతున్న 'అనధికార' పెత్తనంపై ఇంటెలిజెన్స్ వర్గాలు ఆరా తీస్తున్నాయి.

### ఎస్పీ సీరియస్..

జిల్లా ఎస్పీ హత్నూర పోలీస్ స్టేషన్‌ను సందర్శించిన సమయంలో జరిగిన ఒక సంఘటన ఇప్పుడు పోలీసు వర్గాల్లో హాట్ టాపిక్ అయింది. ఎస్పీ విజిట్ చేస్తున్నప్పుడు విలేకరులను సైతం లోపలికి అనుమతించని నిబంధనలు ఉన్నప్పటికీ, నిందితుడు సాయి కుమార్ మాత్రం లోపల దర్జాగా తిరగడంపై కూడా ఇంటిలిజెన్స్ ఎస్పీకి నివేదిక ఇస్తున్నట్లు సమాచారం. ఎస్సై అతనికి అంతటి ప్రాధాన్యత ఇవ్వడం వెనుక ఉన్న మర్మమేమిటనే దానిపై ప్రత్యేక నివేదిక కోరారు. సాయి కుమార్ కు పోలీస్ స్టేషన్‌లో 'రెడ్ కార్పెట్' స్వాగతం లభించడం శాఖ ప్రతిష్టను దిగజార్చిందని ఉన్నతాధికారులు భావిస్తున్నారు.

### ఇంటెలిజెన్స్ నిఘా..

సాయికుమార్ ఆగడాలు కేవలం సామాన్యులకే పరిమితం కాలేదు, ఏకంగా పోలీసులకే ఎదురుతిరిగే స్థాయికి చేరింది. దౌల్తాబాద్ వద్ద మట్టి తరలింపును అడ్డుకున్న హెడ్ కానిస్టేబుల్ పై మద్యం మత్తులో సాయికుమార్ ఎదురు తిరిగిన విషయంపై ఇంటెలిజెన్స్ విభాగం సమగ్ర సమాచారం సేకరిస్తోంది. సొంత శాఖకు చెందిన ఉద్యోగినే దబాయిస్తే, స్థానిక ఎస్సై ఎందుకు మౌనంగా ఉన్నారు? నిందితుడిపై కేసు పెట్టకుండా ఎందుకు వెనకేసుకొచ్చారు? అనే అంశాలపై నిఘా వర్గాలు లోతుగా విచారిస్తున్నాయి. హెడ్ కానిస్టేబుల్‌ను దుర్భాషలాడిన సంఘటనతో సహా అన్ని అక్రమాలను ఇంటెలిజెన్స్ రిపోర్టులో పొందుపరచనున్నట్లు తెలుస్తోంది.


4 | సిరి | www.siridaily.com | శనివారం ఏప్రిల్-25-2026

పోలీస్ స్టేషన్ నా కంట్రోల్...!

ఖాకీలపైనే వీరంగం..

బట్టబయలైన ఆగడాలు..

### నంబర్ ప్లేట్ లేని బుల్లెట్..

నిందితుడు సాయికుమార్ నిత్యం నంబర్ ప్లేట్ లేని బుల్లెట్ బండిపై మండలం మొత్తం తిరుగుతూ హల్చల్ చేస్తున్నా, స్థానిక పోలీసులు కనీసం చలానా కూడా వేయకపోవడం గమనార్హం. ట్రాఫిక్ రూల్స్ పాటించని వ్యక్తిని, పోలీసు అధికారులే తమ పక్కన కూర్చోబెట్టుకోవడం ద్వారా ప్రజల్లోకి తప్పుడు సంకేతాలు వెళ్లాయని ఉన్నతాధికారులు గుర్తించారు.


### దోస్తీపై విచారం ?

సాయికుమార్ తన ఇన్స్టాగ్రామ్ ఖాతాలో ఎస్సైతో దిగిన ఫోటోలను షేర్ చేస్తూ, 'స్టేషన్ అంతా నా కంట్రోల్' అని ప్రచారం చేసుకోవడం ద్వారా అక్రమాలకు పాల్పడినట్లు ఆరోపణలు. ఈ ఆరోపణల నేపథ్యంలో, ఎస్సైకి సాయికుమార్‌కు మధ్య ఉన్న సంబంధం పైన కూడా విచారణ చేస్తున్నట్లు సమాచారం.





# పటాన్‌చెరు సర్కిల్‌లో నోటీసుల నాటకం?



## తెల్లాపూర్ డివిజన్‌లో అక్రమ షెడ్ల వ్యవహారంపై ప్రశ్నలు

- నోటీసులు ఇచ్చి ఫైల్ మూసేసినట్టేనా?
- కూల్చివేతలేం లేవు.. షెడ్లు యథాతథం
- చర్యలపై అనుమానాలు వ్యక్తం చేస్తున్న స్థానికులు
- అమలు దశలో ఎక్కడ లోపం ?




**రామచంద్రపురం, మే 3 (సిరిన్యూస్):** నోటీసులు జారీ అయ్యాయి... కానీ అమలు ఎక్కడ? తెల్లాపూర్ డివిజన్‌లో అక్రమంగా నిర్మించిన షెడ్ల వ్యవహారం ఇప్పుడు ఇదే ప్రశ్న చుట్టూ తిరుగుతోంది. అధికారుల చర్యలు ప్రారంభించినట్టే కనిపించినా, ఫలితాలు మాత్రం కనిపించకపోవడం స్థానికుల్లో సందేహాలకు దారి తీస్తోంది. తెల్లాపూర్ ప్రాంతంలో అక్రమంగా నిర్మితమవుతున్న షెడ్లపై సిరి దినపత్రికలో ప్రచురితమైన కథనాలకు జీహెచ్ఎంసీ అధికారులు స్పందించారు. పటాన్‌చెరు సర్కిల్-46 డిప్యూటీ కమిషనర్ జ్యోతిరెడ్డి ఈ విషయంపై స్పందించి సంబంధిత నిర్మాణాలకు ఇప్పటికే నోటీసులు జారీ చేసినట్లు తెలిపారు. త్వరలోనే తగిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. అధికారులు గుర్తించిన నిర్మాణాలకు నోటీసులు ఇచ్చినట్లు తెలిసినా, వాటి అమలు ఎంతవరకు జరిగిందన్నది స్పష్టంగా తెలియడం లేదు. నోటీసుల తర్వాత చర్యలు ఎక్కడిదాకా వెళ్లాయి అన్నది ఇప్పుడు కీలకంగా మారింది.

స్థానికంగా కొన్ని ప్రాంతాల్లో షెడ్లు యథావిధిగా కొనసాగుతున్నాయన్న సమాచారం రావడంతో, అమలు చర్యలపై సందేహాలు వ్యక్తమవుతున్నాయి. నిబంధనల ప్రకారం కూల్చివేతలు జరగాల్సిన చోట అవి కనిపించకపోవడం కూడా చర్చకు దారి తీస్తోంది. ఇక పర్యవేక్షణ వ్యవస్థపై కూడా ప్రశ్నలు తలెత్తుతున్నాయి. నోటీసుల అమలు పర్యవేక్షణ ఎంతవరకు జరిగింది? ఫీల్డ్ స్థాయిలో తనిఖీలు జరిగాయా? అన్నది స్పష్టత రావాల్సిన అంశంగా ఉంది. మరోవైపు, బాధ్యత అంశం కూడా ముందుకు వస్తోంది. అమలు జరిగేలా చూసే బాధ్యత ఎవరిది? సంబంధిత శాఖల మధ్య సమన్వయం సక్రమంగా ఉందా? అన్న ప్రశ్నలు వినిపిస్తున్నాయి. ఈ వ్యవహారంలో అధికారుల పాత్రపై కూడా స్థానికుల్లో సందేహాలు వ్యక్తమవుతున్నాయి. ప్రజలు మాత్రం స్పష్టత కోరుతున్నారు. నోటీసులు ఇచ్చిన తర్వాత పూర్తి స్థాయి చర్యలు తీసుకుని వాస్తవ పరిస్థితిని అధికారికంగా వెల్లడించాలని డిమాండ్ చేస్తున్నారు.









# సుమతి ఐపీఎస్!

## ఖాకీ సామ్రాజ్యంలో సరికొత్త మైలురాయి

- మల్కాజిగిరి తొలి మహిళా కమిషనర్‌గా బాధ్యతలు
- గ్రూప్-1 డీఎస్పీ నుంచి కమిషనర్ వరకు..
- 591 మంది మావోయిస్టుల లొంగుబాటులో కీలక పాత్ర
- టెక్నాలజీ వినియోగంలో సిద్ధహస్తురాలు
- ఏఐ డ్రోన్లతో మేడారం జాతర పర్యవేక్షణ
- షీ టీమ్స్ బలోపేతం, మహిళా భద్రతే ప్రథమ ప్రాధాన్యం
- మల్కాజిగిరి శాంతిభద్రతలపై 'మహిళా బాస్' ముద్ర
- యూనిఫాం వెనుక మనిషిని చూసే మానవీయ దృక్పథం
- ఫ్రెండ్లీ పోలీసింగ్‌కు సరికొత్త అర్థం

## హైదరాబాద్ పోలీస్ చరిత్రలో 200 ఏళ్ల తర్వాత మహిళా నాయకత్వానికి పట్టాభిషేకం

(ప్రత్యేక ప్రతినిధి-సిరిన్యూస్)

**తెలంగాణ రాష్ట్ర పోలీస్ వ్యవస్థలో ఒక చారిత్రాత్మక మార్పు చోటుచేసుకుంది. దాదాపు రెండు శతాబ్దాల చరిత్ర కలిగిన హైదరాబాద్ పోలీస్ విభాగాలలో, కీలకమైన మల్కాజిగిరి పోలీస్ కమిషనరేట్ బాధ్యతలను బడుగుల సుమతి ఐపీఎస్ చేపట్టారు. మల్కాజిగిరి కమిషనర్‌గా నియమితులైన తొలి మహిళా అధికారిగా ఆమె రికార్డు సృష్టించారు. 2026 ఏప్రిల్ 24న రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ఐపీఎస్ అధికారుల భారీ బదిలీలలో భాగంగా సుమతికి ఈ కీలక బాధ్యతలను అప్పగించారు. అప్పటి వరకు కమిషనర్‌గా ఉన్న అవినాష్ మహంతి స్థానంలో ఆమె పగ్గాలు చేపట్టారు.**



### మావోయిస్టుల లొంగుబాటులో 'మానవీయ' వ్యూహం

మల్కాజిగిరి కమిషనర్‌గా రాకముందు సుమతి స్పెషల్ ఇంటెలిజెన్స్ బ్రాంచ్ (ఎస్ఐబీ)లో ఐజీగా పనిచేశారు. అక్కడ ఆమె చేసిన సేవలు పోలీస్ చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోతాయి. ముఖ్యంగా మావోయిస్టు ప్రభావిత ప్రాంతాల్లో తుపాకీతో కాకుండా, చర్చలతో సమస్యలను పరిష్కరించవచ్చని ఆమె నిరూపించారు. కేవలం రెండు సంవత్సరాల కాలంలోనే 591 మంది మావోయిస్టులు జనజీవన స్రవంతిలో కలిసేలా ఆమె కృషి చేశారు. 2026లో అత్యంత కీలకమైన మావోయిస్టు నేత తిప్పిరి తిరుపతి (దేవుజి) లొంగుబాటు వెనుక సుమతి వ్యూహాత్మక చర్చలు ప్రధాన పాత్ర పోషించాయి. 'యూనిఫాం వెనుక మనిషి' అనే సిద్ధాంతాన్ని ఆమె బలంగా విశ్వసిస్తారు.

### ఆధునిక సాంకేతికతతో 'హైటెక్' పోలీసింగ్

సుమతి కేవలం శాంతిభద్రతలకే పరిమితం కాకుండా, పోలీసింగ్‌లో ఆధునిక సాంకేతికతను జోడించడంలో ముందుంటారు. ఆసియాలోనే అతిపెద్ద గిరిజన జాతర అయిన మేడారం జాతర సమయంలో కోట్లాదిగా తరలివచ్చే భక్తులను నియంత్రించేందుకు ఆమె సరికొత్త టెక్నాలజీని వాడారు. ఏఐ ఆధారిత డ్రోన్ టెక్నాలజీ ద్వారా జనసందోహాన్ని పర్యవేక్షించి, ఎక్కడా అవాంఛనీయ సంఘటనలు జరగకుండా విజయవంతంగా నిర్వహించారు. మల్కాజిగిరి వంటి రద్దీ ప్రాంతాల్లో ట్రాఫిక్, క్రైమ్ నియంత్రణకు ఆమె సాంకేతికతను పెద్దపీట వేయనున్నారు.

### మహిళా భద్రతకు 'మహా' కవచం

సీఐడీ మహిళా రక్షణ విభాగంలో డీఐజీగా పనిచేసిన సమయంలో సుమతి మహిళల భద్రత కోసం విప్లవాత్మక మార్పులు తెచ్చారు. రాష్ట్రవ్యాప్తంగా 'షీ టీమ్స్'ను మరింత బలోపేతం చేయడం, బాధితులకు తక్షణమే న్యాయం జరిగేలా చూడటంలో ఆమె నిరంతరం శ్రమించారు. మల్కాజిగిరి కమిషనరేట్ పరిధిలో సైబర్ క్రైమ్, మహిళలపై జరుగుతున్న వేధింపులకు అడ్డుకట్ట వేయడమే తన ప్రాధాన్యత అని ఆమె బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా స్పష్టం చేశారు.

### పురస్కారాలు..గుర్తింపు

ఆమె అంకితభావానికి గాను అనేక జాతీయ, రాష్ట్ర స్థాయి అవార్డులు వరించాయి. 2022లో కేంద్రం నుండి 'విశిష్ట మహిళా పురస్కారం' అందుకున్నారు. అలాగే గణతంత్ర దినోత్సవం సందర్భంగా ఆమె సేవలను గుర్తిస్తూ ప్రభుత్వం 'పోలీస్ మెడల్ ఫర్ మెరిటోరియస్ సర్వీస్'తో సత్కరించింది. నిబద్ధత గల అధికారిగా ఆమెకు లభించిన ఈ గౌరవం, నేడు ఆమెను ఒక భారీ కమిషనరేట్ అధిపతిగా నిలబెట్టింది.

### నగర విస్తరణ.. శాంతిభద్రతల సవాళ్లు

మల్కాజిగిరి ప్రాంతం హైదరాబాద్‌లోనే అత్యంత వేగంగా విస్తరిస్తున్న పట్టణ ప్రాంతం. ఇక్కడ జనాభా సాంద్రత ఎక్కువ ఉండటంతో పాటు, నేరాల సరళి కూడా భిన్నంగా ఉంటుంది. గొలుసు దొంగతనాలు, రియల్ ఎస్టేట్ వివాదాలు, సైబర్ నేరాలను అదుపు చేయడం ఆమె ముందున్న ప్రధాన సవాళ్లు. అయితే, చర్చల ద్వారా సంక్లిష్ట సమస్యలను పరిష్కరించడంలో సుమతి గారికి ఉన్న నైపుణ్యం ఈ సవాళ్లను అధిగమించడానికి ఎంతగానో తోడ్పడుతుందని పోలీస్ వర్గాలు విశ్వసిస్తున్నాయి.

### మహిళా శక్తికి నిదర్శనం..

సుమతి నియామకం కేవలం ఒక బదిలీ మాత్రమే కాదు.. అది సమానత్వానికి, మహిళా సాధికారతకు తెలంగాణ ప్రభుత్వం ఇస్తున్న గౌరవం. ఉన్నత పదవుల్లో మహిళలు ఉంటే మరింత మానవీయంగా, పారదర్శకంగా పాలన సాగుతుందని ప్రభుత్వం భావిస్తోంది. చరిత్ర సృష్టించిన సుమతి ఐపీఎస్ నాయకత్వంలో మల్కాజిగిరి పోలీసింగ్ సరికొత్త పుంతలు తొక్కడం ఖాయంగా కనిపిస్తోంది.

### గ్రూప్-1 నుంచి ఐపీఎస్ వరకు..

సుమతి ప్రయాణం ఎంతో మంది యువ పోలీసు అధికారులకు స్ఫూర్తిదాయకం. 2001లో గ్రూప్-1 అధికారిగా డీఎస్పీ హోదాలో తన సేవలను ప్రారంభించిన ఆమె, తన ప్రతిభతో 2006 బ్యాచ్ ఐపీఎస్ అధికారిగా పదోన్నతి పొందారు. సుదీర్ఘ కాలంగా వివిధ హోదాల్లో పనిచేసిన అనుభవం, క్షేత్రస్థాయి సమస్యలపై ఉన్న అవగాహన ఆమెను ఈ ఉన్నత స్థానంలో నిలబెట్టాయి. ఖాకీ దుస్తుల వెనుక ఒక సున్నితమైన మనసు, దృఢమైన సంకల్పం ఉన్న అధికారిగా ఆమెకు శాఖలో మంచి పేరుంది.